# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం | 28 అక్టోబర్ 2025 | పేజీలు 8


# ఎన్నికల ప్రచారంలో నిర్లక్ష్యం వద్దు

### జూబ్లీహిల్స్‌లో విజయం సాధించాలి

### పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్



హైదరాబాద్ పెన్ పవర్:జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో ఎవరూ నిర్లక్ష్యం చూపొద్దని.. కాంగ్రెస్ విజయం సాధించేందుకు అందరూ కష్టపడి పనిచేయాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సూచించారు. ఉప ఎన్నికపై పార్టీ నాయకులతో సోమవారం సాయంత్రం ఇక్కడి హరిత ప్లాజాలో నిర్వహించిన అంతర్గత సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షీ నటరాజన్, ఉప ముఖ్యమంత్రి

-2 లో

# “బారిష్ పూజ” పేరుతో “దోపిడీ”

- మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి ప్రెస్‌మీట్..
- అమాయకులే లక్ష్యంగా ఎంచుకుని..!
- బురిడీ కొట్టించే ముఠా అరెస్ట్ రిమాండ్..

- దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో “బారీష్ పూజల” ముసుగులో ఘరానా మోసం..
- పూజలో పెట్టిన డబ్బుకు అనేక రెట్టింపు వస్తుందని టోకరా..
- ఈ బారీష్ పూజల వ్యవహారంలో పాత నేరగాళ్ళు..
- “బారిష్ పూజలకు పాల్పడిన ఐదుగురిలో నలుగురు అరెస్ట్.. పరారీలో ఎ-1..
- అతితక్కువ వ్యవధిలోనే కేసును ఛేదించిన పోలీసులు..
- నిందితుల నుండి ఎయిర్ గన్, ఒక కత్తితో పాటు, రూ.8.5 లక్షలు స్వాధీనం..

-2లో




దుండిగల్ పోలీస్ స్టేషన్ ప్రెస్‌మీట్‌లో డిసిపి కోటిరెడ్డి, ఏసిపిలు శంకర్‌రెడ్డి, వై.నాగేశ్వరరావు..




నిందితుల నుండి రికవరీ చేసిన నగదు, ఆయుధాలు..

### అత్యాశ పరులు- అమాయకులే టార్గెట్..

“బారీష్ పూజ”కోసం డబ్బుపై వ్యామోహం ఉన్న అత్యాశ పరులు, అమాయకులను గుర్తించి, వారిని మాటలతో బురిడీ కొట్టించే, ఈ ఐదుగురు ముఠా సభ్యుల తీరును డిసిపి కోటిరెడ్డి ప్రెస్‌మీట్‌లో స్పష్టంగా వివరించారు.. ఇలాంటి కేటుగాళ్ళ మోసపూరిత మాటలకు ప్రజలు పడిపోకుండా, జాగ్రత్త వహించాలని డిసిపి సూచించారు.. నిందితులు పలు పోలీస్ స్టేషన్‌లలో పాతనేరస్తులుగా పేర్కొన్నారు..



# అక్రమ “నాలా కన్వర్శన్”పై.. ప్రజావాణిలో ఫిర్యాదు..

### ప్రభుత్వ భూమిని- పట్టాభూమిగా నాలా కన్వర్శన్..! విచారణకు డిమాండ్..

- ఆకుల సతీష్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు..
- అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి నాలా కన్వర్శన్‌పై ఆధారాలతో వివరించిన సతీష్..
- స్పందించిన అదనపు కలెక్టర్, చర్యలకై సంబంధిత అధికారలకు ఆదేశం..

-3 లో

- కుత్బుల్లాపూర్ గాజులరామారం సర్వే నెం.328 పేరుతో 329లో నాలా కన్వర్శన్..
- సర్వే నెం.328 పట్టా భూమి మొత్తం 10:39 ఎకరాలు మాత్రమే..
- సంబంధిత 328 10-19 ఎకరాలు “వీనస్ రాక్ హైట్స్” వెంచర్‌కి విక్రయం..
- సదరు వెంచర్ నిర్వాహకులు 328 పేరుతో అదనంగా ఆక్రమణలో 7545 గజాలు..
- ఇదిలా ఉండగా..! జానకిరామయ్య 3 వేల గజాలు,శ్రీనివాస్ 2 వేల గజాలు..
- మరో వ్యక్తికి 1200 గజాలు.. సర్వే నెం.328 లో ఉన్నదెంత..? క్రయవిక్రయాలు ఎంత..?
- పట్టాభూమిలో మిగులు భూమి లేకపోయినా ఏడి సర్వేలు.. నాలా కన్వర్శన్ లు..?
- నాలా కన్వర్శన్‌కి పలుకుబడి ఉపయోగించి జిల్లా కలెక్టర్‌తో ఎమ్మార్వోకు ఫోన్ కాల్..?
- 2017 నుండి 2024 వరకు మూడు సార్లు కూల్చేసిన అదే స్థలానికి నాలా కన్వర్శన్..

## నేడు ‘సినీ కార్మికుల’ అభినందన సభ..

# హాజరుకానున్న రేవంత్ రెడ్డి

- సాయంత్రం నాలుగు గంటలకు ‘సినీ కార్మికుల’ అభినందన సభ
- యూసుఫ్‌గూడ పోలీస్ మైదానంలో జరగనున్న సభ
- కార్యక్రమానికి హాజరు కానున్న సినీ పెద్దలు



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూసుఫ్‌గూడలో సినీ కార్మికుల అభినందన సభలో పాల్గొననున్నారు. ఈ సభ రేపు సాయంత్రం నాలుగు గంటలకు యూసుఫ్‌గూడ పోలీస్ మైదానంలో జరగనుంది. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు హాజరు కానున్నారు.

ఇదిలా ఉండగా, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రచార షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 31

-2 లో

# తేమ సాకు.. దక్కని మద్దతు ధర



### చేతులెత్తేసిన సీసీఐ..

### రూ.6,590లకే కొనుగోలు చేసిన వ్యాపారులు

హైదరాబాద్ పెన్ పవర్: ఆదిలాబాద్‌లో పత్తి రైతులకు రూ.8,110 మద్దతు ధర అందని ద్రాక్షగానే మిగిలింది. తేమ 8-12 శాతం ఉంటేనే కొనుగోలు చేస్తామని భారత పత్తి సంస్థ (సీసీఐ),

-2 లో

# "బారిష్ పూజ" పేరుతో "దోపిడీ"..

**నిందితుల నుండి రూ.8.5 లక్షల నగదును స్వాధీన పరచుకున్న పోలీసులు, ఒక ఎయిర్ గన్, ఒక కత్తిని కూడా పోలీసులు స్వాధీన పరచుకున్నారు..**
**నిందితులపై ఆయుధ చట్టం కింద పలు సెక్షన్‌లను నమోదు చేసినట్లు మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి తెలిపారు..**
**18.10.2025న తెల్లవారు జామున 03:30 గంటలకు గండిమైసమ్మ ఎక్స్ రోడ్డులోని మహావీర్ కాంప్లెక్స్‌లో ఘటన చోటు చేసుకుంది..**
**21.10.2025న సాయంత్రం 05:00 గంటలకు బాధితుడు ఫిర్యాదు చేశాడు.. నిందితులను పట్టుకునేందుకు వెంటనే క్రైమ్ టీమ్ అండ్ మేడ్చల్ సిసిఎస్ టీమ్‌లు నిందితుల కోసం గాలింపు..**
**26.10.2025 సాయంత్రం గండిమైసమ్మ వద్ద నలుగురు నిందితులను అరెస్టు చేశారు.. ఈ ఆపరేషన్‌లో మేడ్చల్ ఏసిపి శంకర్‌రెడ్డి, క్రైమ్ వై.నాగేశ్వరరావు ఎసిపి, సిసిఎస్ మరియు దుండిగల్ ఇన్‌స్పెక్టర్ పి.సతీష్ కుమార్, దుండిగల్ డిఐ సతీష్, మేడ్చల్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ పి.కిరణ్, పి.దాలి నాయుడు సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ పి.దాలినాయుడు, దర్యాప్తు బృందం ఎస్ఐపి డిఎన్ ఈశ్వర్, శంకర్ ఎస్ఐ సిసిఎస్ మరియు క్రైమ్ స్టాఫ్ ఇ. వెంకటయ్య హెచ్‌సి, జె. రజినీకాంత్ పిసి, బి. బాల్ రెడ్డి పిసి, లచ్చయ్య హెచ్‌జిల పర్యవేక్షణలో జరిగిందని మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి వారిని ప్రశంసించారు..**

## నేరస్తుల వివరాలు.. నేర చరిత్ర..

"బారిష్ పూజ" పేరుతో అమాయక వ్యక్తులను మోసం చేసిన నిందితుల వివరాలు, వారి నేర చరిత్రపై మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి వివరించారు.. కేసు వివరాలు: Cr.No: 1043/2025 U/s 123, 318(4), 303(2) r/w 3(5) BNS of Dundigal PS

**నిందితుల వివరాలు:**
(1) మొహమ్మద్ ఇర్ఫాన్, వయస్సు. 44 సంవత్సరాలు, సోఫా వర్క్, నివాసం బహదూర్‌పుర, హైదరాబాద్ జిల్లా, సొంత ఊరు, హబీబ్ నగర్, నిజామాబాద్ జిల్లా. మొహమ్మద్ ఇర్ఫాన్ పాత నేర చరిత్ర:i) ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 259/2022 U/S 406, 420 IPC (ఇర్ఫాన్ అండ్ కయ్యూమ్ ఇద్దరూ)
ii) Cr.No 81/2007 U/s 149,498(A), 290, 325, 448 IPC, Sec 156(3) Cr.PC

**నిజామాబాద్ 2 టౌన్‌లో (ఇర్ఫాన్)..**
(2) గుగోలోత్ రవీంధర్, వయస్సు.(40) వృత్తి మేకప్ ఆర్టిస్ట్, నివాసం ఫిల్మ్ నగర్, హైదరాబాద్.. సొంత ఊరు కామారెడ్డి జిల్లా బాన్సువాడ.. (3)కవిర సాయిబాబా, వయస్సు. 41, వృత్తి కొరియర్ డెలివరీ బాయ్, నివాసం సూరారం, కుత్బుల్లాపూర్ మండలం, మేడ్చల్ జిల్లా.. (4) ఠాకూర్ మనోహర్ సింగ్, వయస్సు 39, వృత్తి- ధోభి, నివాసం ఖైరతాబాద్, హైదరాబాద్.. పరారీలో ఉన్న ప్రధాన నిందితుని వివరాలు: (5) అబ్దుల్ కయ్యూమ్ (ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడు, గతంలో అతను ఉప్పల్ పియస్ కేసులో పాల్గొన్నాడు)

**దుండిగల్, పెన్ పవర్, అక్టోబర్ 27:**
"అత్యాశ కొంపకు చేటు" అన్న నానుడికి దుండిగల్ పియస్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘరానా మోసం అద్దం పడుతుంది.. "బారీష్ పూజల" పేరిట, ప్రసాదంలో మత్తుమందు కలిపి, దోపిడీకి పాల్పడే ముఠా చేతిలో మోసపోయిన ఓ వ్యాపారి ఫిర్యాదుతో, సంచలన నిజాలు వెలుగులోకి వచ్చాయి.. కేసునమోదు చేసుకున్న, దుండిగల్ పోలీసులు, మేడ్చల్ ఏసిపి శంకర్‌రెడ్డి, క్రైమ్ ఏసిపి వై.నాగేశ్వరరావు పర్యవేక్షణలో క్రైమ్ విభాగం, సీసీఎస్ విభాగం నుండి టీమ్‌లుగా ఏర్పడిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసింది.. సోమవారం నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు, ప్రెస్‌మీట్ అనంతరం రిమాండ్‌కి తరలించారు.. ప్రధాన నిందితుడు ఎ-1 కయ్యూమ్ పరారీలో ఉన్నట్టు మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి ప్రెస్‌మీట్‌లో వెల్లడించారు.. కేసును ఛేదించిన పోలీసులను డిసిపి కోటిరెడ్డి ప్రశంసించారు.. పత్రికా సమావేశంలో మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి గండిమైసమ్మ ఎక్స్ రోడ్డ సమీపంలో నివాసం ఉండే ఓ వ్యాపారిని "బారీష్ పూజలు" చేస్తే రూ. కోట్లలో వర్షంలా కురుస్తాయని, ఈ పూజలు అర్ధరాత్రి 2-3 గంటల సమయంలో (తెల్లవారు జామున) మాత్రమే పూజలు నిర్వహించాలని మోసపూరిత మాటలతో నమ్మబలికించారు.. ఈనెల (అక్టోబర్) 18న తెల్లవారు జామున నిందితుల పథకం ప్రకారం "బారిష్ పూజ" నిర్వహించారు.. పూజలో స్వీట్లు, బాదం పాలు, అందులో మత్తుమందు కలిపి ప్రసాదంగా ఇచ్చారు.. ప్రసాదాన్ని స్వీకరించిన ఆ వ్యాపారి (బాధితుడు) స్పృహకోల్పోయిన తర్వాత, పూజలో ఉంచిన 25 లక్షలతో నిందితులు ఉడాయించారు.. మత్తు నుండి బయటపడిన మూడు రోజులకు అక్టోబర్ 21న బాధితుడు వ్యాపారి దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసునమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి తెలిపారు..

# తేమ సాకు.. దక్కని మద్దతు ధర

- మొదటి పేజీ తరువాయి
అంతర్జాతీయంగా డిమాండ్ లేనందున మద్దతు ధరకు కొనలేమని ప్రైవేటు వ్యాపారులు చేతులెత్తేయడంతో మార్కెట్‌యార్డులో సోమవారం నిర్వహించిన వేలంపాట ఏకపక్షంగా సాగింది. చివరికి వ్యాపారులు నిర్ణయించిన ధరకే విక్రయించాల్సి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉమ్మడి జిల్లా కొనుగోళ్ల పరిశీలకులుగా వచ్చిన విత్తనాభివృద్ధి సంస్థ ఎండీ కేశవులు, మార్కెటింగ్‌శాఖ జేడీ శ్రీనివాస్ సమక్షంలో ఈ వేలం జరిగింది. ఏకతాటిపైకి వచ్చిన వ్యాపారులు 8 శాతం తేమకు రూ. 6,500 ధర చొప్పున వేలం మొదలు పెట్టి చివరికి రూ. 6,950 కంటే ఎక్కువగా చెల్లించలేమంటూ తేల్చి చెప్పారు. మరోవైపు సీసీఐ యంత్రాంగం 12శాతం తేమ ఉన్న ఆరు వాహనాల్లోని పత్తిని మాత్రమే కొనుగోలు చేసింది. 16 శాతానికి పైగా తేమ ఉన్న పత్తిని కొనడానికి నిరాకరించడంతో ప్రతిష్టంభన నెలకొంది. ప్రత్యేకాధికారి కేశవులు, జేడీ శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ శ్యామలాదేవిలు.. సీసీఐ, వ్యాపారవర్గాలతో సంప్రదింపులు జరిపినా ఫలితం దక్కలేదు. దీంతో ఆగ్రహించిన రైతులు కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు రావాలని డిమాండ్ చేస్తూ యార్డులోనే బైఠాయించారు. మధ్యాహ్నం యార్డుకు వచ్చిన ఎమ్మెల్యే పాయల్ శంకర్, డీసీసీబీ ఛైర్మన్ అడ్డి భోజారెడ్డి హైదరాబాద్, ఢిల్లీలోని సీసీఐ అధికారులతో మాట్లాడినా ఫలితం కనిపించలేదు. చివరికి కలెక్టరేట్లో కలెక్టర్ రాజర్షిషాతో సమావేశమై యార్డుకు వచ్చిన అన్ని వాహనాల్లోని పత్తిని తేమ చూడకుండా గంపగుత్తగా క్వింటాలుకు రూ. 6,590 చెల్లించేలా నిర్ణయించటంతో సమస్య ఓ కొలిక్కి వచ్చింది. మంగళవారం నుంచి మళ్లీ నిబంధనల ప్రకారమే వ్యవహరించాలని అధికారులు నిర్ణయించారు. భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తేమ నిబంధనల మెలిక పెట్టడం దారుణమని రైతు ప్రతినిధులు సంగెపు బొర్రన్న, లంకా రాఘవులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

## నేడు 'సినీ కార్మికుల' అభినందన సభ..

# హాజరుకానున్న రేవంత్ రెడ్డి


- మొదటి పేజీ తరువాయి
నుంచి నవంబర్ 9వ తేదీ వరకు ఆయన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించనున్నారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 31న సాయంత్రం 7 గంటలకు వెంగళరావునగర్, సాయంత్రం 8 గంటలకు సోమాజిగూడలో రేవంత్ రెడ్డి ప్రచారం నిర్వహిస్తారు. నవంబర్ 1న సాయంత్రం 7 గంటలకు బోరబండ, సాయంత్రం 8 గంటలకు ఎర్రగడ్డలో ప్రచారం ఉంటుంది. నవంబర్ 4న సాయంత్రం 7 గంటలకు షేక్‌పేట, సాయంత్రం 8 గంటలకు రహమత్ నగర్‌లో ప్రచార కార్యక్రమాలు జరుగుతాయి. నవంబర్ 5న సాయంత్రం 7 గంటలకు షేక్‌పేట, సాయంత్రం 8 గంటలకు యూసుఫ్‌గూడలో రేవంత్ రెడ్డి ప్రచారం చేయనున్నారు.
నవంబర్ 8న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల మధ్య 6 డివిజన్‌లలో మోటార్ సైకిల్ ర్యాలీ, నవంబర్ 9న ఉదయం 10 గంటలకు షేక్‌పేటలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నారు.

# ఎన్నికల ప్రచారంలో నిర్లక్ష్యం వద్దు

- మొదటి పేజీ తరువాయి
భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, వివేక్, ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథన్, సంపత్‌కుమార్, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, పర్ణికారెడ్డి, యశస్వినీరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. నాయకులందరూ ఐక్యంగా కృషి చేసి అధిక మెజార్టీ తీసుకురావాలన్నారు. 'నేతలు కేవలం 20 నుంచి 25 మంది కార్యకర్తలతో కలసి ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరునూ కలసి ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను వివరించి ఓటు అడగాలి. పెద్దసంఖ్యలో అనుచరులతో తిరుగుతూ హడావుడి చేయొద్దు' అని సూచించారు. మీనాక్షీ నటరాజన్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలు చర్చించారు.

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్ టీమ్..






గాజులరామారం సర్వే నెం.328 పట్టాభూమి అసలు మ్యాప్..

# అక్రమ "నాలా కన్వర్శన్"పై... ప్రజావాణిలో ఫిర్యాదు

## ప్రభుత్వ భూమిని- పట్టాభూమిగా నాలా కన్వర్శన్..! విచారణకు డిమాండ్..

- ఆకుల సతీష్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు..
- అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి నాలా కన్వర్శన్‌పై ఆధారాలతో వివరించిన సతీష్..
- స్పందించిన అదనపు కలెక్టర్, చర్యలకై సంబంధిత అధికారలకు ఆదేశం..

2024లో సర్వే నెం.328 పేరుతో 329 ప్రభుత్వ భూమిలో కంటైనర్ ఏర్పాటు..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 27:** పలుకుబడి ఉన్నోళ్ళకే ప్రభుత్వ భూములు ధారాదత్తం చేయటం అధికారులకు కొత్తేమి కాదు.. ముఖ్యంగా గాజులరామారం ప్రభుత్వ భూముల కబ్జాలలో కీలక సూత్రదారులే కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులని నిర్ధారణ అయింది.. ఈ కబ్జాల వ్యవహారంపై గతంలో ఆర్ఐ సహా ముగ్గురు రెవెన్యూ సిబ్బందిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.. సర్వే నెం. 328 పట్టాభూమి చుట్టూ అత్యంత విలువైన, సర్వే నెం 329 ప్రభుత్వ భూమి విస్తరించి ఉంది.. మధ్యలో (వడఫా) ద్వీపంలా ఈ పట్టాభూమి ఉండటం.. ఎవరికి నచ్చినంత వారు, డాక్యుమెంట్లు సృష్టిస్తున్నారు.. ఇటు "ఏడి సర్వేయర్" కూడా.. "దున్నపోతు ఈనింది అంటే" దొడ్డిలో కట్టేయ్" అన్న చందంగా తప్పుడు స్కెచ్‌ప్లాన్ జారీచేసి లేని పట్టాభూమిని ప్రభుత్వ భూమిలో చూపిస్తున్నారు.. ఏడి సర్వే నివేదికకి తోడు, కొంచెం పలుకుబడి ఉపయోగించి, నాలా కన్వర్శన్‌ల ప్రక్రియ ముగించి రూ.కోట్లు విలువైన ప్రభుత్వ భూములను అక్రమార్కులకు ధారాదత్తం చేస్తున్నారు..

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లి మండలాల్లో భూ కబ్జాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది.. మరోవైపు సత్వర పరిష్కారం కోసం వారం వారం నిర్వహించే మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమానికి భూ కబ్జాలపై అధిక సంఖ్యలో అర్జీలు అందుతున్నాయి.. ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారులకు అవగాహన లేకనే ఈ కబ్జాలు జరుగుతున్నాయా..? అంటే అదేం కాదు..! ఓవైపు అధికారంలో ఉన్న ఏపార్టీ నేతలు అయినా, మెప్పు పొందేందుకు వారి సిఫార్సులకు ప్రాధాన్యత ఇవ్వడం.. మరోవైపు ధనార్జనే ధ్యేయంగా విధులు నిర్వర్తించే కొందరు అవినీతి అధికారుల చేతివాటానికి ఈ సర్కార్ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి.. అదేంటో అధికారులు బరితెగించి, తప్పుడు సర్వేలు, అక్రమ నాలా కన్వర్శన్‌లు చేసినా తప్పుకాదట..! పత్రికల్లో నిజాలు నిర్భయంగా రాస్తే మాత్రం తప్పు అవుతుందట.. అధికారుల హొదాలు కాదు, పారదర్శకతతో హుందాగా విధులు నిర్వర్తిస్తే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు..






కంటైనర్ పెట్టిన చోటనే 2023లో ప్రభుత్వ భూమిగా హెచ్చరిక బోర్డు..

- కుత్బుల్లాపూర్ గాజులరామారం సర్వే నెం.328 పేరుతో 329లో నాలా కన్వర్శన్..
- సర్వే నెం.328 పట్టా భూమి మొత్తం 10:39 ఎకరాలు మాత్రమే..
- సంబంధిత 328 10-19 ఎకరాలు "వీనస్ రాక్ హైట్స్" వెంచర్‌కి విక్రయం..
- సదరు వెంచర్ నిర్వాహకులు 328 పేరుతో అదనంగా ఆక్రమణలో 7545 గజాలు..
- ఇదిలా ఉండగా..! జానకిరామయ్య 3 వేల గజాలు,శ్రీనివాస్ 2 వేల గజాలు..
- మరో వ్యక్తికి 1200 గజాలు.. సర్వే నెం.328 లో ఉన్నదెంత..? క్రయవిక్రయాలు ఎంత..?
- పట్టాభూమిలో మిగులు భూమి లేకపోయినా ఏడి సర్వేలు.. నాలా కన్వర్శన్ లు..?
- నాలా కన్వర్శన్‌కి పలుకుబడి ఉపయోగించి జిల్లా కలెక్టర్‌తో ఎమ్మార్వోకు ఫోన్ కాల్..?
- 2017 నుండి 2024 వరకు మూడు సార్లు కూల్చేసిన అదే స్థలానికి నాలా కన్వర్శన్..

- మిగతా 4లో...

# అక్రమ "నాలా కన్వర్షన్"పై.. ప్రజావాణిలో ఫిర్యాదు..



2024లో ప్రారంభంలో (కంటైనర్ కంటే ముందు) అక్రమ నిర్మాణం కూల్చేసిన ఆర్ఐ రజినికాంత్.. ఫైల్‌ఫోటో..



2017లో అదే స్థలంలో అదే రజినికాంత్ (అప్పుడు వీఆర్వో) కూల్చివేతలు.. ఫైల్‌ఫోటో..











**ఈ విధంగా సర్వే నెంబర్ 329లో ప్రభుత్వ భూమి 2 వేల గజాల స్థలాన్ని, పట్టాభూమిగా చూపించి, ప్రవేట్ సర్వే నెంబర్ 328 చూపిస్తూ ల్యాండ్ గ్రాబర్ జానకి రామయ్య అనే వ్యక్తి శ్రీనివాస్‌కు అమ్మడం జరిగిందని సతీష్ ఆరోపించారు.. కానీ 2024 డిసెంబర్ 11న "ఏడి సర్వేయర్ శ్రీనివాస్" ఏ విధంగా రిపోర్ట్ ఇచ్చాడని సతీష్ ప్రశ్నించారు.. తప్పుడు ఏడి సర్వే రిపోర్ట్‌తో ప్రభుత్వ భూమి రెండువేల గజాలు కలెక్టర్ ఫోన్ కాల్‌తో అక్రమంగా నాలా కన్వర్శన్ చేసిన వైఖరిపై విచారణ జరిపించాలని, కాకుండా, నాలా కన్వర్షన్‌ని రద్దు చేయాలని, ప్రభుత్వ భూమిలో అక్రమంగా పెట్టిన కంటైనర్ నర్సరీని తక్షణమే తొలగించి ప్రభుత్వ భూమిని స్వాధీన పరచుకోవాలని, అధికారులను తప్పుదోవ పట్టించి, కన్వర్శన్ చేసుకున్న వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు..**

## రూ.10 కోట్లు విలువైన ప్రభుత్వ భూమికి, నాలా కన్వర్శన్..

కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు.. గాజులరామారం సర్వే నెంబర్ 328 పట్టా భూమిని చూపిస్తూ..! సర్వే నెంబర్ 329 ప్రభుత్వ భూమి 2 వేల గజాల స్థలానికి కలెక్టర్ ఫోన్ కాల్‌తో అక్రమంగా నాలా కన్వర్శన్ ఎలా చేస్తారని ఆకుల సతీష్ ప్రజావాణి ఫిర్యాదులో పేర్కొన్నారు.. ఈ నాలా కన్వర్షన్ వ్యవహారాన్ని ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి పిర్యాదు చేసిన అనంతరం ఆకుల సతీష్ మాట్లాడుతూ.. గాజులరామారం దేవేందర్ నగర్, సర్వే నెంబర్ 329లో ప్రభుత్వ భూమి 253 ఎకరాలు ఉందని, ఇప్పటికే చాలావరకు కబ్జాలకు గురైందని తెలిపారు.. తినగ తినగా వేము తియ్యగా ఉంటుందేమో కానీ..! ఏళ్ళు గడిచినా కొద్ది "ప్రభుత్వ భూమి కూడా పట్టాభూమి" అవుతుందని కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు నిరూపిస్తున్నారని ఆరోపించారు.. ఈ సర్వే నెంబర్ 329 మధ్యలో ప్రైవేట్ సర్వే నెంబర్ 328 ఉండటం అక్రమార్కులకు కామధేనువుగా తయారైంది.. ఈ సర్వే నెంబర్‌లో 10.39 ఎకరాల ప్రైవేటు భూమిని వినస్ రాక్ హైట్స్ వెంచర్ వారికి డెవలప్మెంట్‌కి విక్రయించారు.. వెంచర్ నిర్వాహకులు కూడా అదనంగా 7,545 గజాలు ఆక్రమించి నిర్మాణాలు కూడ చేపట్టి క్రయవిక్రయాలు ముగిసాయి..

## ఏడి సర్వే సరే..! 328 భూమిపై అవగాహన ఉందా..?

గతేడాది 2024 డిసెంబర్ 11న ఏడి సర్వే నిర్వహించిన కబ్జాదారులు, ఏదో రకంగా సర్వే రిపోర్ట్ పొందారు.. ఈలోగా నాలా కన్వర్శన్‌కి అధికారులను మచ్చిక చేసుకునే ప్రయత్నాలు పత్రికల్లో వచ్చిన వార్తా కథనాలతో విఫలం అయ్యాయి.. దీంతో సదరు కబ్జాదారులు "హైలీ రికమండేషన్" చేయించి నాలా కన్వర్శన్ ప్రక్రియ ముగించారు.. అధికారులకు అసలు 328 భూమిపై అవగాహన లేదని స్పష్టమవుతుంది.. నాలా కన్వర్షన్ కోసం రెవెన్యూ అధికారులకి దరఖాస్తు చేసుకున్న విషయం తెలుసుకుని, 2025 జూన్ 9న ఫిర్యాదు చేయడం జరిగిందని సతీష్ తెలిపారు.. ప్రవేట్ సర్వే నెంబర్ 328 చూపిస్తూ, ప్రభుత్వ భూమి 329లో గతంలో నిర్మాణ పనులు చేస్తుండగా, 2017లో మరియు 2023-24లో వీఆర్వోగా-ఆర్ఐగా ఉన్న రజినీకాంత్ కూల్చివేసిన ఆధారాలు ఉన్నాయి.. ప్రభుత్వ భూమిగా హెచ్చరిక బోర్డు పెట్టిన పాత ఫోటోలు చూడవచ్చు..



Total Extent (Ac. Gts)
0.2000
Survey No./ Sub-Division No.
328/2
Land Status
Signed as NALA

Nature of Land
Patta
Classification of Land
Metta/ Dry

Land Type
NALA Land

Market value of Survey no.(in INR)
47190000

Transaction Status
Survey No/ Sub-division no is marked Prohibited for transaction. Please visit https://registration.telangana.gov. To get it deleted , PI apply to Collector in TM 15 module of Bhu Bharathi portal i.e. Application for grievance relating to land in

నాలా కన్వర్శన్ చేసినట్టు ఆన్‌లైన్ ఆధారాలు..

## ఫేస్ బుక్ లో అమ్మాయి పేరుతో ఫ్రెండ్షిప్.. రూ. పది లక్షలు కాజేసిన సైబర్ చీటర్స్..



**హైదరాబాద్ పెన్ పవర్:**సైబర్ నేరాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి.. ప్రభుత్వాలు, పోలీస్ శాఖ అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ జనం సైబర్ నేరగాళ్ల మాయలో పడి మోసపోతూనే ఉన్నారు. హైదరాబాద్ లో మరో సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. ఫేస్ బుక్ లో అమ్మాయితో పేరుతో ఫ్రెండ్షిప్ చేసి ఓ వ్యక్తి నుంచి రూ. 10 లక్షలు కాజేసారు చీటర్స్. హైదరాబాద్ లోని లంగర్ హౌస్ లో జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. హైదరాబాద్ లంగర్ హౌస్ కి చెందిన 42 ఏళ్ళ వ్యక్తికి ఫేస్ బుక్ లో సాయి ప్రీతి పేరుతో ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది.. యాక్సెప్ట్ చేసిన బాదితుడితో అమ్మాయిలాగా చాటింగ్ చేయడం స్టార్ట్ చేశారు చీటర్స్. తాను వైజాగ్ ప్రాంతానికి చెందిన యువతిని అని , ప్రస్తుతం యూకే లో నివాసిస్తున్నట్లు చెప్పారు కేటుగాళ్ళు. కొన్ని రోజులు చాట్ చేసిన తరువాత ఆన్లైన్ ట్రేడింగ్ లో ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని బాధితుడిని నమ్మించారు చీటర్స్.

స్కామర్స్ సూచనల మేరకు మొదట 50 వేలు ఇన్వెస్ట్ చేశాడు బాధితుడు. వ్యాలెట్ లో లాభాలు వచ్చినట్లు చూపడంతో , బాధితుడు పలు దఫాలుగా 10 లక్షలు ఇన్వెస్ట్ చేశాడు.ఆ డబ్బులను విత్ డ్రా చేయడానికి టాక్స్ పేరుతో ఇంకా డబ్బులు డిమాండ్ చేసిన స్కామర్స్. దీంతో అనుమానం వచ్చిన బాధితుడు ఇది స్కామ్ అని గ్రహించాడు. మోసపోయానంటూ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడుబాధితుడు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఫేస్ బుక్ లాంటి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ లో అపరిచిత వ్యక్తులతో ఫ్రెండ్షిప్ చేయొద్దని.. అధిక లాభాల పేరుతో వచ్చే మెసేజ్ లను నమ్మి మోసపోవద్దని సూచిస్తున్నారు పోలీసులు.

## జూబ్లీ హిల్స్ లో ఎమ్మెల్యే యశస్విని ప్రచారం

**హైదరాబాద్ పెన్ పవర్:**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్ సైట్ 3 సైట్ ఫోర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రచారం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ గడపగడపకు వెళ్లి ప్రచారం చేస్తున్నామని ఓటర్ల నుంచి మంచి స్పందన వస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఫ్రీ కరెంటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాలు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని మహిళలు చెబుతున్నారని నియోజకవర్గాన్ని తనని గెలిపిస్తే నియోజకవర్గ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేని వారిని గుర్తించి వారికి ఇండ్లు ఇప్పించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# టెక్ బ్యాగ్రౌండ్ లేనోళ్లకీ ఐటీ జాబ్స్.. కాగ్నిజెంట్ నయా రిక్రూట్మెంట్ ప్లాన్..!




**హైదరాబాద్ పెన్ పవర్:**ఒకపక్క ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, టెక్నాలజీ కంపెనీల్లో ఏఐ ప్రభావంతో లేఆఫ్స్ కొనసాగుతుంటే.. ఐటీ సేవల కంపెనీలు మాత్రం కొత్త ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు వరుస ప్రకటనలు చేస్తున్నాయి. ఏఐ వల్ల భయపడుతున్న చాలా మందికి ఒకేసారి ఈ రెండు ప్రకటనలను ఎలా అర్థం చేసుకోవాలో తెలియటం లేదు. ఏఐ రాకతో ప్రధానంగా మిడ్ లెవెల్, సీనియర్ టెక్ ఉద్యోగులు ప్రభావితం అవుతున్న సంగతి తెలిసిందే. కానీ కొత్తగా కంపెనీలు ఆఫర్ చేస్తున్న జాబ్స్ ఏంటో కూడా తెలుసుకోవటం ముఖ్యం. తాజాగా ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ 2025లో ఎంట్రీ-లెవెల్ టాలెంట్ నియామకాలను విస్తరించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఆర్ట్స్ విద్యార్థులను కూడా ఆకర్షించడంపై దృష్టి పెట్టింది కంపెనీ. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మానవ సామర్థ్యాన్ని పెంపొందించటానికి సహాయకారిగా ఉంటుందని సీఈవో రవి కుమార్ ఉన్నారు. అఆ టూల్స్ వల్ల నైపుణ్యాలు కొద్దిరోజుల్లో అభివృద్ధి సాధించవచ్చని, తక్కువ అనుభవం ఉన్నవారికి కూడా పెద్ద స్థాయిలో ప్రాజెక్టుల్లో పనిచేయడానికి అవకాశాలు ఉంటాయని రవి కుమార్ చెప్పారు. ఈ నేపథ్యంలో కాగ్నిజెంట్ ఇప్పటివరకు సినీ, సోషల్ సైన్స్, మానసిక శాస్త్రం, జర్నలిజం వంటి వృత్తులు అంటే నాన్-టెక్ విద్యార్థులను కూడా నియమించుకుంటోంది. ఈ విధానం ద్వారా సాంకేతిక నైపుణ్యాలు అలవాటు చేసుకుని, సమస్యలు గుర్తించే, సృజనాత్మకంగా ఆలోచించే, వ్యూహాత్మకంగా సమస్యలను పరిష్కరించే టీమ్స్ సిద్ధం చేయటం సాధ్యమవుతుందని చెప్పారు. ఉదాహరణకు బయాలజీ విద్యార్థులు AI సహాయంతో మందుల అభివృద్ధి వేగవంతం చేయవచ్చని సీఈవో అన్నారు. ఇక డిజిటల్ నైపుణ్యాలు ఉండే వారు మరింత ముందుకు పోయే అవకాశం ఉందని, డిజిటల్ నైపుణ్యంలో తేడాలు సామాజిక విభజనను కలిగించడాన్ని రవి కుమార్ వ్యాఖ్యానించారు. కాగ్నిజెంట్ అప్రెంటిషిప్ కార్యక్రమాలు, మిడ్కెరియర్ ప్రొఫెషనల్స్ కోసం ప్రత్యేక భాగస్వామ్యాలు కూడా నిర్వహిస్తోంది. మొత్తానికి కంపెనీ గతంలో మాదిరిగా కేవలం కంప్యూటర్ సైన్స్ విద్యార్థులను మాత్రమే కాకుండా వివిధ రంగాల నుంచి యువతకు ఐటీ సేవల రంగంలో అవకాశాలు కల్పించాలని చూస్తోంది.

# BPకి వాడే ఈ మందులతో జాగ్రత్త.. సోడియం లెవెల్స్ తగ్గించి నీరసంగా చేస్తాయి



**హైదరాబాద్ పెన్ పవర్:**సాధారణంగా ప్రజలు సోడియం అనగానే ఉప్పు గురించి, ఉప్పు తగ్గించాలని సలహా ఇస్తుంటారు. కానీ సోడియం రక్తపోటును పెంచి, గుండెకు హాని కలిగించిటమే కాకుండా... తక్కువగా సోడియం తీసుకోవడం కూడా ప్రమాదకరమే అని చెబుతున్నారు డాక్టర్లు. సోడియం అనేది ఉప్పులో ఒక భాగం కానీ ఉప్పు కాదు. మన శరీరం సరిగా పనిచేయడానికి కొంత సోడియం అవసరం. దీని వల్ల శరీరంలోని ద్రవాలను బ్యాలెన్స్ చేయడంలో, నరాల పనితీరుకు సహకరించడంతో పాటు గుండెతో సహా కండరాలు సరిగ్గా పనిచేయడంలో సహాయపడుతుంది.అంతేకాదు సోడియం లెవెల్స్ పడిపోయినప్పుడు హైపోనాట్రేమియా వస్తుంది. అంటే సరిపడా ఎలక్ట్రోలైట్లు తీసుకోకుండా ఎక్కువ నీరు తాగినా, వ్యాయామం చేసేటప్పుడు ఎక్కువగా చెమట వచ్చిన, కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నా ఇలా జరుగుతుంది. ఇందుకు తలనొప్పి, వికారం, గందరగోళం, కండరాల తిమ్మిరి, అలసట ఇవి సాధారణ లక్షణాలు. కొన్నిసార్లు సోడియం స్థాయిలు అకస్మాత్తుగా పడిపోతే మూర్ఛ పోవడం లేదా కోమాకు వెళ్లే ప్రమాదం ఉంది.

**సోడియం తక్కువ ఉంటే :** వృద్ధులు, అథ్లెట్లు లేదా కొన్ని మందులు వాడే వారికీ సోడియం లెవెల్స్ పడిపోయే అవకాశం ఉంది. అనారోగ్యంతో ఉండి ఆహారం లేదా నీరు తక్కువగా తీసుకునే వారిలో ఇది సర్వసాధారణం.ప్రాసెస్ చేసిన ఆహారాల్లో సోడియం ఎక్కువగా ఉంటుంది కాబట్టి వాటిని తగ్గించడం మంచిది, కానీ మీ శరీరానికి కొంత ఉప్పు అనేది అవసరం, ముఖ్యంగా మీరు యాక్టీవ్ గా ఉన్నా లేదా ఎక్కువగా చెమట పడుతున్నా కూడా. గుడ్లు, పాల పదార్థాలు, కొవ్వు తక్కువగా ఉన్న మాంసాలు వంటి సహజ సోడియం వనరులతో కూడిన బ్యాలెన్స్డ్ ఆహారం తీసుకోవడం ఆరోగ్యకరమైన స్థాయిని నిర్వహించడానికి సహాయపడుతుంది.

తక్కువ సోడియంకు మరో ముఖ్యమైన కారణం మందులు. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ సుధీర్ కుమార్ ఈ మందుల గురించి వివరించారు.

చథియాజైడ్ డైయూరిటిక్స్ (ఉదా: హైడ్రోక్లోరోథియాజైడ్, ఇండపమైడ్)

లిదీనిని అధిక రక్తపోటుకు సాధారణంగా వాడతారు.

లిఇవి మూత్రం ద్వారా అధిక సోడియంను బయటకు పంపుతాయి, ముఖ్యంగా వృద్ధుల్లో. సోడియం తగ్గితే అలసట, గందరగోళం లేదా మూర్ఛకు దారితీయవచ్చు.

దీనిని డిప్రెషన్ ఇంకా ఆందోళనకు వాడతారు.

ఇవి ADH (యాంటీడైయూరిటిక్ హార్మోన్) విడుదలను పెంచుతాయి, దీనివల్ల నీరు శరీరంలో నిలిచిపోయి సోడియం పలుచగా అవుతుంది. వృద్ధులలో లేదా ఇతర డైయూరిటిక్స్ తీసుకునే వారిలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది.

**కార్బమాజెపైన్ లేదా ఆక్స్కార్బజెపైన్**


లిదీనిని మూర్ఛ నివారణకు అలాగే మూడ్ డిసార్డర్ కి వాడతారు.

ఇది ADH పనితీరును పెంచి SIADH (సింద్రోమ్ ఆఫ్ ఇన్అప్రాపర్ యాంటీడైయూరిటిక్ హార్మోన్ సెక్రెషన్) అనే సమస్యకు దారితీస్తుంది, ఇది దీర్ఘకాలిక హైపోనాట్రేమియాకు ఒక సాధారణ కారణం.

# హైదరాబాదీలకు అలర్ట్.. అత్యవసరం అయితేనే ఆంధ్రాకు వెళ్లండి !

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నుంచి ఏపీకి రోజూ లక్షల మంది రాకపోకలు సాగిస్తూ ఉంటారు. రైళ్లు, బస్సులు, విమానాలు, ప్రైవేట్ వెహికల్స్?తో నిత్యం తెలంగాణ, ఏపీ మధ్య రాకపోకలు నడుస్తూ ఉంటాయి. ఇప్పుడు హ్యాపీగా జర్నీ చేయాలనేకునే వాళ్లు అప్రమత్తం అవ్వండి.. ఎమర్జెన్సీ అయితేనే ఏపీకి ప్రయాణాలు పెట్టుకోండి.. దీనికి కారణం.. తుఫాన్.. భీకర్ తుఫాన్.. ఏపీ తీరం వైపు దూసుకొస్తున్న మోంథా తుఫాన్.. కాకినాడ, మచిలీపట్నం మధ్య కోనసీమలో తీరం దాటనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ క్రమంలోనే విశాఖపట్నం నుంచి తీరం మీదుగా ప్రయాణించే 43 రైళ్లను రైల్వే శాఖ రద్దు చేసింది. మరికొన్ని రైళ్లను దారి మళ్లిస్తున్నారు.

2025, అక్టోబర్ 28వ తేదీ అర్ధరాత్రి నుంచి 29వ తేదీ ఉదయం మధ్య కాకినాడ దగ్గర ఈ తుఫాను తీరం దాటనుంది. ఈ తుఫాన్ ఏపీలోని 23 జిల్లాల్లో తీవ్ర ప్రభావం చూపిస్తుందని.. అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ కొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్, మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ఇచ్చింది. ఈ క్రమంలోనే రాబోయే నాలుగు రోజులు అంటే..




నెలాఖరు అక్టోబర్ 30వ తేదీ వరకు ఏపీ రాష్ట్రం వెళ్లాలనుకునే వారు అలర్ట్ అవ్వండి. అత్యవసరం అయితేనే ప్రయాణాలు పెట్టుకోండి.. లేకపోతే వర్షాలు, వరదల్లో చిక్కుకునే ప్రమాదం ఉంది. వాతావరణ శాఖ, ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థలు ఇప్పటికే ముందస్తు హెచ్చరికలు జారీ చేశాయి. కార్తీక మాసం నడుస్తుంది.. పెళ్లిళ్ల సీజన్ ఉంది.. ఈ క్రమంలోనే హైదరాబాద్, ఏపీ మధ్య రాకపోకలు మరింత పెరిగాయి. ఈ క్రమంలోనే వెదర్ డిపార్ట్ మెంట్ ముందస్తు హెచ్చరికలు ఇస్తుంది. ఇప్పటికే ఏపీలో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు మొదలయ్యాయి. విశాఖపట్నం, కాకినాడు, మచిలీపట్నం, చీరాల తీర ప్రాంతాల్లో సముద్రం అల్లకల్లోలంగా ఉంది. వాతావరణం కారు మేఘాలతో కమ్మేసింది. తుఫాన్ మోంథా తీరాన్ని సమీపించే కొద్దీ.. తీవ్రత పెరుగుతుంది. 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు బీభత్సం చేయొచ్చు. తుఫాన్ తీరం దాటే ముందు.. ఆ తర్వాత భీకర గాలులకు చెట్లు కూలిపోవచ్చు.. కరెంట్ పోల్స్ పడిపోతాయి.. హోర్డింగ్స్ విరిగిపోతాయి.. భారీ వర్షాలతో రోడ్లపైకి వరద వస్తుంది.. ఇన్ని ప్రమాదాలు పొంచి ఉన్న క్రమంలో ఏపీలోని 23 జిల్లాలకు రెడ్ అలర్ట్, ఆరెంజ్ అలర్ట్ ఇచ్చిన వాతావరణ శాఖ.. అందుకు తగ్గట్టు జనాన్ని ఊడా అప్రమత్తం చేసింది. పెళ్లిళ్లు పేరంటాలు.. గుళ్లూగోపురాలు అని ప్రయాణాలు పెట్టుకోవద్దని.. అత్యవసరం అయితేనే ప్లాన్ చేసుకోవాలని.. వాతావరణ శాఖ హెచ్చరికలను ఎప్పటికప్పుడు ఫాలో అవుతూ జాగ్రత్తలు తీసుకోవాలని భారత వాతావరణ శాఖ సూచించింది. ఈ మోంథా తుఫాను ప్రభావంతో.. కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

మంగళవారం నాడు.. శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉంది. అలాగే మన్యం, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి జిల్లాల్లో కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# అదానీ.. LIC వివాదం ఏంటీ.. అసలు ఏం జరిగింది..? పూర్తి వివరాలు







**హైదరాబాద్ పెన్ పవర్:** అదానీ చుట్టూ గడచిన కొన్ని ఏళ్లుగా వివాధాలు కొనసాగిన సంగతి తెలిసిందే. తాజాగా మరో వివాదంలో అదానీ గ్రూప్ పేరు కొనసాగుతోంది. దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అతిపెద్ద బీమా సేవల సంస్థగా ఉన్న ఎల్ఐసీ ప్రస్తుతం ఇందులో కేంద్ర బిందువుగా మారింది. లక్షల కోట్ల విలువ కలిగిన ఈ సంస్థ డబ్బుతో అదానీకి అండగా నిలబడాలని చూస్తున్నట్లు అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్టులో వచ్చిన వార్తలు దుమారం రేపుతున్నాయి.

వివరాల్లోకి వెళితే కొన్నాళ్ల కిందట అమెరికాలోని యూఎస్ సెక్యూరిటీస్ అధికారులు అదానీ సంస్థలపై అవినీతి, మోసం ఆరోపణలు చేశాయి. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ బ్యాంకులు, ఇతర సంస్థలు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకున్నాయి. దీంతో అదానీ గ్రూప్ కొంత ఆర్థిక ఇబ్బందుల్లోకి వెళ్లిందనే వాదనలు ఉన్నాయి. ఈ క్రమంలోనే భారత ప్రభుత్వ అధికారులు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ద్వారా అదానీ వ్యాపారాలకు దాదాపు 3.9 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో దాదాపు రూ. 33వేల కోట్ల పెట్టుబడులను మళ్లించడానికి మే నెలలో ఒక ప్రతిపాదనను రూపొందింరని వాషింగ్టన్ పోస్ట్ శుక్రవారం పేర్కొంది. అయితే వాషింగ్టన్ పోస్టు కథనం పూర్తిగా అవాస్తవమని, నిరాధారమైనదిగా బీమా సంస్థ ఎల్ఐసీ ఖండించింది. మరోపక్క దేశంలోని కాంగ్రెస్ వంటి ప్రతిపక్ష పార్టీలు వాషింగ్టన్ నివేదికతో మోడీ సర్కార్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. భారత్‌లో దాదాపు 30 కోట్ల పైగా పాలసీదారులు ఉన్న ప్రభుత్వ రంగ దిగ్గజం %ూ×జ% తన నిధులను అదానీ గ్రూప్ లోకి పెట్టుబడిగా మళ్లించాలని బీజేపీ సర్కార్ ప్రయత్నించటం ముమ్మారిటికీ తప్పేనని కాంగ్రెస్ ఫైర్ అవుతోంది. అదానీ కంపెనీల్లో పెట్టుబడి అంశంపై పార్లమెంటరీ కమిటీ స్థాయిలో విచారణ డిమాండ్ పెరుగుతోంది. పాలసీదారులు, సామాన్యులు తమ పొదుపు భద్రతపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

ఇదే సమయంలో అదానీ గ్రూప్ పెట్టుబడుల వల్ల ఎల్ఐసీకి దాదాపు రూ. 12వేల కోట్ల వరకు నష్టం వచ్చింది అనే వార్తలు కూడా వచ్చాయి. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన ప్రస్తుతానికి బీమా సంస్థ నుంచి లేదు. దేశ ప్రజల పొదుపు నిధులను ప్రైవేట్ సంస్థకోసం రిస్క్‌లో పెట్టినట్టు ఆరోపణలు రాజకీయంగానే కాకుండా సామాన్యుల్లోనూ సంచలనంగా మారింది. అయితే ఎల్ఐసీ అదానీ గ్రూప్ కంపెనీల్లో కంటే ఇతర సంస్థల్లోనే ఎక్కువగా పెట్టుబడులు పెట్టి వాటాలను కలిగి ఉన్నట్లు ప్రాథమిక సమాచారం ప్రకారం తెలుస్తోంది. మోడీ తన మిత్రుడు అదానీకి అండగా నిలిచేందుకు ఈ ప్లాన్ రచించారంటూ.. దీనికి నీతి ఆయోగ్, ఆర్థిక శాఖ

దానికి అనుగుణంగానే పెట్టుబడి ప్రణాళిక సిద్ధం చేసినప్పటికీ అమెరికా నుంచి వచ్చిన ఆరోపణల తర్వాత దీనికి బ్రేక్ పడిందంటూ వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. దీనిపై పదేపదే స్పందన కోసం అభ్యర్థించామని కానీ ప్రధాని లేదా ఆర్థిక శాఖ నుంచి జవాబు రాలేదని కూడా తన కథనం పేర్కొంది.

## హైదరాబాద్‌లో 18 అంతస్తుల హైటెన్షన్ టవర్ ఎక్కి సూసైడ్ అటెంప్ట్..




**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ లో ఓ వ్యక్తి 18 అంతస్తుల ఎత్తైన హైటెన్షన్ టవర్ ఎక్కిన ఘటన కలకలం రేపింది. సోమవారం (అక్టోబర్ 27) అబ్దుల్లాపూర్ మెట్ పరిధిలో వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యా యత్నం చేసిన వ్యక్తి.. 18 ఫ్లోర్ ల హైట్ ఉండే టవర్ పై నుంచి పడిపోయాడు. కాపాడేందుకు ప్రయత్నించిన పోలీసులు, హైడ్రా, ఫైర్ అధికారును కాదని అమాంతం అలాగే దూకేశాడు. ఈ ఘటనకు సంబంధించిన విజువల్స్ షాకింగ్ కు గురిచేస్తున్నాయి.

హైటెన్షన్ టవర్ ఎక్కిన వ్యక్తి.. ఎంతమంది చెప్పినా కిందికి దిగలేదు. ఆత్మహత్య చేసుకుంటానని.. తనను ఎవరూ కాపాడే ప్రయత్నం చేయొద్దని హెచ్చరించాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, హైడ్రా సిబ్బంది, ఫైర్ సిబ్బంది పెద్ద క్రేన్ సహకారంతో టవర్ ఎక్కారు. అతి కష్టం మీద అతని దగ్గరికి చేరుకుని కాపాడే ప్రయత్నం చేశారు.నీ ప్రాబ్లమ్స్ ఉంటే సాల్వ్ చేస్తాం.. సూసైడ్ చేసుకోవద్దు అని చెప్పినా.. దగ్గరకు రావద్దు దూకేస్తానని బెదిరించాడు. అయినా దగ్గరికి వెళ్లిన సిబ్బంది.. చేయి పట్టుకుని పైకి లాగే క్రమంలో.. విదిలించుకుని పైనుంచి దూకేశాడు. కావాలని దూకేశాడా లేక విదిలించుకునే ప్రయత్నంలో పడిపోయాడా అనేది క్లారిటీ లేనప్పటికీ.. అంత ఎత్తైన టవర్ పైనుంచి అలాగే పడిపోయాడు. బురదలో పడిపోవడంతో వెంటనే 108 కు ఫోన్ చేసి ఆస్పత్రికి తరలించారు.

## కార్తీక శోభను సంతరించుకున్న శైవ క్షేత్రాలు

**నల్గొండ: పెన్ పవర్:**ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని పలు శైవ క్షేత్రాలన్నీ కార్తీక శోభను సంతరించుకున్నాయి. యాదగిరిగుట్ట లోని అనుబంధ శైవ క్షేత్రంలోనూ.. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున పూజాది కార్యక్రమాలు చేస్తున్నారు. చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి క్షేత్రం లోనూ ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. నల్లగొండ పట్టణ శివారులోని పానగల్ లోని శ్రీ ఛాయా, పచ్చల సోమేశ్వరాలయాలకు భక్తులు పూజల కోసం క్యూ కట్టారు. తెల్లవారుజామునే కోనేరులో కార్తీక దీపాలను వదిలి. స్వామివారికి మొక్కులు చెల్లిస్తున్నారు..

## వేములవాడ పోటెత్తిన భక్తులు

**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:**

కార్తిక తొలి సోమవారం సందర్భంగా వేములవాడ కు భక్తులు పోటెత్తారు. రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అధికారులు దర్శనాలు కల్పిస్తున్నారు. ఆలయ అర్చకులు, పరివార దేవతార్చనలు స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేసారు. మహిళలు ఆలయం ముందు కార్తీక దీపాలు వెలిగించారు. ఆలయ విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో రాజన్న ఆలయంలో భక్తుల దర్శనాలు కొంచెం ఆలస్యమయ్యాయి. భక్తులు భీమేశ్వరాలయంలో ఆర్జిత సేవలు, కోడె మొక్కులు చెల్లించుకున్నారు.

# సిద్దిపేట పట్టణంలో పోలీసుల సైకిల్ ర్యాలీ



**సిద్దిపేట పెన్ పవర్:**సిద్దిపేటలో సోమవారం నాడు పోలీసులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పలువురు విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పట్టణ పురవీధుల గుండా అమరవీరులను స్మరించుకుంటూ సైకిల్ ర్యాలీ కొనసాగింది. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా హైదరాబాద్ రోడ్డు శ్రీనివాస్ థియేటర్ వద్ద సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి, జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సైకిల్ ర్యాలీ ముఖ్య ఉద్దేశం పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశం తో నిర్వహించడం జరుగుతుందని. పోలీసు అమరవీరులను అనునిత్యం స్మరించుకుంటూ, నిరంతరం ప్రజలలో చిరస్మరణీయంగా ఉండటానికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల సత్సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి బాగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలి
# ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:**విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కేజీబీవీ,ను ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. కోడి గుడ్లపై స్టాంప్ ఉండేలా చూసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతోపాటు కింద కూర్చుని మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. పర్యావరణ, భవిష్యత్ ప్రణాళికలు, అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణలో 9 వ తరగతి విద్యార్థులకు బయో సైన్సులోని, ఫోటో సింథసిస్ పై వివరించారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని డీఈవోను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. సందర్భనలో కేజీబీవీ ఎస్ఓ శ్యామల సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రజల సమస్యలపై గ్రామాలకు పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:**బస్వాపూర్ గ్రామ ప్రజలతో కోహెడ ఎస్సై పి. అభిలాష్ గ్రామంలో గల సమస్యలు వాటిని ఎలా పరిష్కారం చేసుకోవాలి అనే విషయంలో మాట్లాడుతూ. పరిష్కరించగలిగే సమస్యలు ఉంటే ఇక్కడికిక్కడే పరిష్కారం చేస్తామని తెలిపినారు మరియు వారి యొక్క సమస్యలపై అడిగి తెలుసుకోవడం జరిగింది.

మరియు డ్రగ్స్ ను నిర్మూలించడం పోలీసు శాఖ ఆధ్వర్యంలో మా వంతు ప్రయత్నం చేస్తున్నాము అన్నారు. మీ వంతు కృషిగా డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయిస్తున్న అటువంటి వ్యక్తుల సమాచారం అందించాలని కోరారు. మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలాని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని, సోషల్ మీడియా ప్రభావం వలన జరిగే ఇన్సిడెన్స్ గురించి,తల్లి దండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు.

## మజ్లిస్ ముసుగులో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్

హైదరాబాద్ పెన్ పవర్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మజ్లిస్ ముసుగులో కాంగ్రెస్ అభ్యర్థి బరిలో దిగారని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ మండిపడ్డారు. మతోన్మాదానికి అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు బిజెపికి పట్టం కట్టాలని చూస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్లోని నవోదయ కాలనీ, ఎస్బిఐ క్వార్టర్ లో బిజెపి అభ్యర్థి లంకల దీప రెడ్డి తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె లక్ష్మణ్ మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధిని చూసిన ప్రతి ఒక్కరు బిజెపి రావాలని ఆకాంక్షిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ ఏ పార్టీ అధికారంలో ఉన్న మజ్లిస్ తన ప్రాబల్యాన్ని చాటుతుందని విమర్శించారు. బి ఆర్ ఎస్ కాంగ్రెస్ అధికారాన్ని చూసిన రాష్ట్ర ప్రజలు అభివృద్ధి కోసం బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో యువకుడైన దీపక్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు

## ఎర్రగడ్డ డివిజన్ లో మంత్రి జూపల్లి ఇంటింటి ప్రచారం

హైదరాబాద్ పెన్ పవర్:జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లో సోమవారం పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కళ్యాణ్ నగర్, హైమావతి నగర్ లో వాకర్స్ మీట్ లో పాల్గొన్నారు. స్థానికులతో కలిసి అల్పాహారం చేశారు. రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పాదయాత్ర, ఇంటింటి ప్రచారం చేస్తూ.. ఇప్పటి వరకు ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వెల్లి వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పై ప్రతిపక్ష నేతలు చేస్తున్న విమర్శలను, ఆరోపణలను తిప్పికొడుతూ.. ప్రజలకు వివరించారు. ప్రజలను ఎక్కడికక్కడ పలకరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. ఆయన చేపట్టిన ఇంటింటికీ ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఏ కాలనీకి వెళ్లినా ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ధనిక రాష్ట్రంగా ఉందని, కానీ కేసీఆర్ హాయంలో రూ. 8లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ధ్వజమెత్తారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని అప్పులు చేసిన రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు సంవత్సరానికి సుమారు రూ. 1.40 కోట్ల అప్పులు కట్టాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని ప్రజలకు వివరించారు.

## మూడు నెలల్లో రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తాడు

హైదరాబాద్ పెన్ పవర్:మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ హాట్ కామెంట్స్ చేసారు. సామాజిక న్యాయం కోసం మా పార్టీ కట్టుబడి ఉన్నాము. ఆశించిన సామాజిక తెలంగాణ వచ్చిందని భావించాం. అందుకే కొంతకాలం మా కార్యక్రమాలు తగ్గించుకున్నామని అన్నారు.
కానీ మార్పు లేదని ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు రాజ్యాధికారం కోసం మళ్ళీ యాత్ర మొదలు పెట్టాం. ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఏకం కావాలి. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని ఇవ్వలేదు. రాజగోపాల్ రెడ్డి చాలా నిజాయితీపరుడు. ఆయనకు నేను ఎన్నికల ఏజెంట్ గా పనిచేశాను. మూడు నెలల లోపు రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తాడని అన్నారు, నాకు తెలిసిన వారే 30, 40 మంది ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి తో టచ్ లో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నల్గొండ జిల్లా నుండే సంక్షోభం పొంచి ఉంది. స్థానిక సంస్థల విషయంలో ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్. రిజర్వేషన్ జీవో చెల్లదని నేను ముందే చెప్పానని అన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

## జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల, పెన్ పవర్:
ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి వరం లాంటిదని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.జిల్లా లోని సారంగాపూర్ మండలానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 2 లక్షల 46వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుంటున్న పేదలు అప్పుల పాలు కాకూడదని ఉద్దేశంతో సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.పేదలు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా జగిత్యాల నియోజకవర్గానికి 14 పల్లె దవాఖాన లు మంజూరు అయినట్లు తెలిపారు.
మెడికల్ కాలేజీకి గత ప్రభుత్వం లోని పాత బకాయిలు 20 కోట్లు మంజూరు చేయటం జరిగిందని తెలిపారు.జగిత్యాలకు రూపాయలు 203 కోట్లతో నూతన ఆసుపత్రి మంజూరు చేయటం జరిగిందని,
ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.
ప్రజలు పల్లె దవాఖాన సేవలు ఉపయోగించుకోవాలని,
రోగం వచ్చాక చికిత్స కన్నా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని,
ముఖ్యమంత్రి తో కలిసి జగిత్యాల అభివృద్ధికి పని చేస్తానని చెప్పారు.
అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని,
ఉచిత బస్,ఉచిత కరెంట్,సన్న బియ్యం, రైతు భరోసా, రుణ మాఫీ, ఇలా అనేక సంక్షేమ పథకాలను తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.
సీఎం సహాయ నిధి చెక్కులు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నెల 1000 కోట్లు ఖర్చు చేస్తున్నమని అన్నారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, గుర్రాల రాజేందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, పాక్స్ చైర్మన్ నరసింహా రెడ్డి, మండల నాయకులు ఢిల్లీ రామారావు, రవీందర్ రావు, శేఖర్ గౌడ్, నారాయణ రావు, మద్దెల ఆనంద్, ఆకుల తిరుపతి, తిరుపతి, మల్లేశం, సంతోష్, మల్లేష్, మ్యకల శేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా లిక్కర్ షాపుల ఎంపిక

## డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్






జగిత్యాల, పెన్ పవర్:జిల్లాలోజి పారదర్శకంగా లిక్కర్ షాపుల ఎంపిక జరిగిందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.ఎ 4 దుకాణాల మద్యం దుకాణాల కోసం లాట్ల డ్రాను సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సమక్షంలో జగిత్యాల పట్టణంలోని విరూపాక్షి గార్డెన్ లో నిర్వహించారు.డ్రా నిర్వహణ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీస్ లు పెద్ద ఎత్తున బందోబస్తును ఏర్పాటు చేశారు.రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దరఖాస్తులు గత నెల 26 నుండి ఈ నెల 23 వరకు జగిత్యాల లోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్లో స్వీకరించబడ్డాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 71 మద్యం దుకాణాలకు డ్రా నిర్వహిస్తుండగా, 1966 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు.71 మద్యం దుకాణాలలో ఎస్ సి సామాజిక వర్గానికి 8, గౌడ వర్గానికి 14, ఓపెన్ కేటగిరీలో 49 మద్యం దుకాణాలు కేటాయించడం జరిగిందని వివరించారు. ఎంపికైన నూతన నిర్వాహకులు డిసెంబర్ 1 నుండి కొనసాగుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.